విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఐక్యంగా ప్రతిఘటించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దళితుల, బలహీన, మహిళలపై అణగారిన వర్గాల మీద అత్యాచారాల దౌర్జన్యాలను ఐక్యంగా ప్రతిఘటించాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చెరుకుపల్లి శివారు ఉప్పరపాలెం వద్ద ఉప్పల అమర్నాథ్ అనే 15 ఏళ్ల బాలుడ్ని అక్కని లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిని నిలదీసినందుకుగాను అక్కడికక్కడే బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘనత మరవక ముందే, మచిలీపట్నం మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన బాలికను హాస్టల్లో ఉన్న బాలిక ద్విచక్ర వాహనంపై తీసుకుని వెళ్లి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన ఈ బాలిక హాస్టల్లో ఉండగా హాస్టల్ వార్డెన్ స్కూటర్ మీద తీసుకొని వెళ్లడం దీనికి రాజకీయం రంగు పులుము కోవడం సభ్య సమాజం ఆలోచించాలని, విశాఖపట్నం ఎంపీని భార్య, కుమారుని ఇంట్లోనే నిర్బంధించి వాళ్లపై దాడి చేయడం, కడపలో డాక్టర్ ఇంకా రాష్ట్రంలో పల్చోట్ల దాడులు పెరిగిపోతున్నాయని పోలీస్ వ్యవస్థ పట్టినట్టుగా వ్యవహరిస్తుందని ఈ తిరుపట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకురాలు దేవా భక్తుని నిర్మల, సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, ఓడుగు చైతన్యకుమార్ మోదుమూడి నాగరాజు, తురక లక్ష్మణరావు, ఓడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ ప్రసాద్‌కి ఎస్టీయూ నాయకుల సన్మానం

విశాలాంధ్ర-కంకిపాడు : కంకిపాడు మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కెఎస్ఎన్ ప్రసాద్‌ని గురువారం ఎస్టీయూ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మూసి వేసిన కందలంపాడు గ్రామంలోని పాఠశాలను తిరిగి తెరవాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాసు, మండల అధ్యక్షుడు పచ్చిగళ్ళ సురేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు అద్దేపల్లి విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఏ శ్రీనివాసమూర్తి, సంఘ సిపిఎస్ ప్రతినిధి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

పోర్టు నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పేర్ని నాని

విశాలాంధ్ర-మచిలీపట్నం : బందరు ఓడరేవు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. తపసిపూడి గ్రామంలో సముద్ర తీరాన జరుగుతున్న పోర్టు నిర్మాణ పనులను గురువారం ఆయన అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమైన గడిచిన నెల రోజుల్లో గణనీయమైన పురోగతి సాధించినట్టు ఆయన తెలిపారు. గత నెల 22వ తేదీన పోర్టు పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేయగా చాలా మంది ఎలక్షన్ స్టంట్ అంటూ విమర్శలు చేసినవారికి చంపపెట్టు లాంటిదని ఆయన వెల్లడించారు. కానీ తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పోర్టు పనులు చేపడుతుందన్నారు. నెల రోజుల్లో 190 మీటర్ల మేర సౌత్ బ్రేక్ వాటర్ వాల్ నిర్మాణ పనులు పూర్తవ్వగా 130 మీటర్ల మేర నార్త్ వాటర్ బ్రేక్ వాటర్ వాల్ నికర్మాణ పనులు పూర్తయినట్టు ఆయన తెలిపారు. ఈ నెల 30వ తేదీన బెర్త్ ల నిర్మాణానికి గాను పైల్ టెస్ట్ లు నిర్వహించనున్నట్టు తెలిపారు. పైల్ టెస్ట్ రిపోర్ట్ ఆధారంగా బెర్త్ ల డిజైన్ చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని పేర్ని నాని తెలిపారు. కార్గో నిల్వ చేసేందుకు నేల చదును చేస్తున్నట్టు తెలిపారు. 30 నెలల్లో పోర్టు పనులు పూర్తి చేయాల్సి ఉండగా 24 నెలల్లోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

24న దళిత విద్యార్థులకు నగదు పురస్కారాలు

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 24న 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ కృష్ణాజిల్లా అధ్వర్యంలో నగదు పురస్కారాలు అందిస్తున్నటు అధ్యక్షుడు కోడూరు కృష్ణారావు, ట్రెజరర్ సింగవరపు నాగమల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు రేమల్లి నీలాకాంత్(పసి), బండి గోవర్ధనరావులు తెలిపారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో 24న జరిగే కార్యక్రమం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 శనివారం సాయంత్రం 5 గంటలకు స్థానిక ఐఎంఏ ఎదురుగా గల ఘంటసాల ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ అఫ్ ఫారెస్టు ఎన్.ప్రదీప్‌కుమార్, మాజీ జనరల్ పోలీసు డైరెక్టర్ టి.సునీల్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్, మాజీ రాష్ట్ర కమీషనర్ ఆఫ్ ఇన్‌కాంట్యాక్స్ ఉప్పులేటి దేవిప్రసాద్, మాజీ ఐఎఫ్ఎస్‌లు జూపూడి ప్రసాద్, కాకోల్లు బస్మకరరావులు పాల్గొట్లునట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, దళిత సోదరలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రారంభమైన అడ్మిషన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వియస్సార్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రక్రియను ప్రారంభించారు. దీనిలో భాగంగానే గురువారం దరఖాస్తు దాఖలు చేసుకున్న విద్యార్థుల అప్లికేషన్స్ ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి పర్యవేక్షణలో పరిశీలన చేపట్టారు. నమోదు ఈనెల 24వ తారీఖు వరకు కొనసాగుతుందని ఆమె వివరించారు. కళాశాలలో బిఏ (పొలిటికల్ సైన్స్), బీకాం జనరల్ (ఆనర్స్), బీకాం కంప్యూటర్స్, బిఎస్సీ లెక్కలు, ఫిజిక్స్ (ఆనర్స్), కంప్యూటర్ సైన్స్, బోటని, కెమిస్ట్రీ గ్రూపులలో దరఖాస్తులు దాఖలు చేసుకోవాలన్నారు. ప్రత్యేక కేటగిరి వెరిఫికేషన్ ను 23 వరకు కొనసాగిస్తామన్నారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ తమ ధ్రోపత్రాలను తీసుకు రావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి వివరించారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోనిమొవ్వపాలెం ఎంపి ఎలిమెంటరీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆ పాఠశాల పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ తూమేటి రంగబాబు, వైస్ చైర్మన్ బాదర్ల కామాక్షిల ఆర్థిక సహకారంతో పంపిణీ చేసిన కార్యక్రమానికి సర్పంచ్ చలమలశెట్టి శివకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వేలాది రూపాయలు పుస్తకాలు అందజేసిన ఆఇద్దరికీ అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూచిపూడి రోటరీ క్లబ్ కార్యదర్శి పాగోలు రమేష్ బాబు, వేములమడ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వేములమడ శివకుమార్, మొవ్వ కాంప్లెక్స్ సిఆర్పి సిహెచ్. శ్రీమన్నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రవీంద్రబాబు పాల్గొన్నారు.

కౌలు రైతు కార్డులపై ఎన్నో ఉపయోగాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : కౌలు రైతుకార్డులపై ఉన్న ఉపయోగాలను రైతులు వినియోగించుకోవా లని తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కౌలు రైతు కార్డులు మంజూరు విషయమై గురువారం మండల పరిధిలోని మోదుమూడి రైతుభరోసా కేంద్రంలో ఉదయం దక్షిణ చిరువోల్లంక రైతుభరోసా కేంద్రంలో మధ్యాహ్నం రైతులకు అవగాహన కల్గించి కౌలు రైతుల నుండి కార్డుల మంజూరుకు అర్జీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎల్ జయప్రద, వ్యవసాయాధికారిణి సౌరమ్మ, ఎం.ఇ.ఒ, వి.ఆర్.ఒ, ఆ యా గ్రామాల పంచాయితీ కార్యదర్శిలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రామకోటి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-అవనిగడ్డ : మాజీ జెడ్పీటీసీ దివంగత అడపా రామకోటేశ్వరరావు (రామ కోటి) సేవలు మరువలేనివి అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. రామకోటి 14 వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం లో రామకోటి చిత్రపటానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి,ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. తుంగల సుమతీదేవి, ఎం.పిటి.సి తోట గణేష్, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాజశేఖర స్వామి దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు గార్లపాటి గోపి, కొండవీటి కిషోర్, గుండాబత్తిన కుటుంబరావు, అరవా ప్రసాద్, గోళ్ళ నాగేశ్వరరావు, సింహాద్రి లంకేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సుబ్బారాయుడి హుండీల ఆదాయం రూ.85.20 లక్షలు

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవిలో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల ద్వారా రూ.85,20,197లు లభ్యమైనట్లు ఆలయ ఈవో ఎస్.ఎస్.చక్రధరరావు తెలియజేశారు. గురువారం ఉదయం దేవాదాయశాఖాధి కారుల పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో కానుకల హుండీల లెక్కింపు జరిగింది. 86 రోజుల కాల వ్యవధికి జరిగిన హుండీల లెక్కింపులో బంగారం 73 గ్రాములు, వెండి 2 కేజీల 700 గ్రాములు, అమెరికన్ డాలర్లు 80, ఆస్ట్రేలియా డాలర్లు 250 స్వామివారికి లభించినట్లు తెలిపారు. దేవాదాయశాఖ మచిలీపట్నం డివిజన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, మోపిదేవి ఎస్ఐ సిహెచ్.పద్మ, ఎస్టేట్ దేవాలయాల ఉద్యోగులు, వలంటీర్లు లెక్కింపులో పాల్గొన్నారు.

సమర్థవంతంగా జగనన్న సురక్ష అమలు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయుటకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమం అమలుపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని . లాంఛనంగా ప్రారంభిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా మండల స్థాయి వరకు అధికారులందరూ ప్రజా ప్రతినిధులతో కలిసి తప్పనిసరిగా పాల్గొని విధివిధానాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతి ఇంటి సమస్యను తెలుసుకొని పరిష్కరించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్య పరిష్కారమై ప్రజల్లో సంతృప్త స్థాయి పెరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 24వ తేదీన ప్రతి మండలము, మునిసిపాలిటీలో ఒక గ్రామాన్ని, వార్డును పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రజల నుండి స్పందన ఎలా ఉందో గమనించాలని వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు. ఇలా రెండు మూడు రోజులు అక్కడి పరిస్థితులు గమనించాక లోటుపాట్లు ఏమైనా వుంటే వాటిని సవరిస్తూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు డెస్కులు ఏర్పాటు చేయాలని మొదటి డెస్క్ లో రిజిస్ట్రేషన్ చేపట్టాలని, రెండో డెస్క్ లో డాక్యుమెంట్ల పరిశీలన, మూడో డెస్క్ లో సర్వీస్ అభ్యర్థన, నాలుగో డెస్క్ లో హెల్ప్ డెస్క్ గా గ్రామీణ పట్టణ ప్రాంతాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సహాయ సహకారాలు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

రేపు న్యాయ సేవల శిబిరం

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 24న గుడివాడ న్యాయ సేవల శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్‌డివో పద్మావతి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తాహశ్దీర్ అంజనేయులు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలతో కలసి అమె మాట్లాడుతూ వివిధ చట్టాల పట్ల, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక వికేఆర్, విఎన్‌బి, ఎజీకే ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో న్యాయ సేవల శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమం కోసం అమలయ్యే చట్టాలు, అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ పి.జాషువా, పలువురు న్యాయమూర్తులు పాల్గొంటాన్నారు. దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ద్వారా లబ్ధిదారులకు ట్రై మోటార్ సైకిల్స్, వినికిడి పరికరాలు, లాప్టాప్‌లు ఇతర పరికరాలు పంపిణీకి ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఎంపీడీవో ఏ.వి రమణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినీలకు సన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికీ, చిన్నారుల ఉజ్వల భవితకు నిబద్ధతతో కృషిచేసిన ఉపాధ్యాయినిలు కె.సీత, కె.మాధవి అభినందనీయులని అని పలువురు వక్తలు ప్రశంసించారు. చల్లపల్లి మండలం నిమ్మగడ్డ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన సీత, మాధవిలకు గ్రామస్థుల ఆధ్వర్యంలో పౌరసన్మానం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం, నిమ్మగడ్డ పాఠశాలకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావటంలో ఉపాధ్యాయినిల కృషి ప్రశంసనీయమని వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఏపీ సచివాలయ న్యాయశాఖ డిప్యూటీ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు, విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు రాజులపాటి అంకమ్మ, పీఆర్టీయూ రాష్ట్ర నేత దేవరపల్లి సురేష్ బాబు , యూటీఎఫ్ నేతలు కె.రవీంద్రప్రసాద్, హెచ్ఎం సునీతకుమారి, ఏఎంసీ చైర్మన్ ప్రశాంతి, సుగుణ, మల్లేశ్వరరావు, సురేష్, అనిల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మంటలు అదుపు చేసిన గ్రామస్తులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడిలో దాసు చిట్టి బాబుకు చెందిన 9 ఎకరాల వరిగడ్డి వాము పక్కనే ఉన్న విద్యుత్ లైన్ వైర్లు విపరీతమైన గాలికి రాసుకోవడంతో నిప్పు రవ్వలు వరిగడ్డి వాము పై పడి మంటలు వ్యాపించడంతో దగ్గరలో ఉన్న కొంతమంది గ్రామస్తులు హుటా, హుటీనా బిందెలు, బకెట్లతో నీరు మంటలపై పోసి మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న గుడివాడ అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిస్థాయిలో మంటలను నివారించినట్లు ఏడిఎఫ్ఓ జే. ఆంజనేయులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడైన కౌలు రైతు దాసు చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో కూడా విద్యుత్ వైర్లు రాసుకుని తన ఇంటిపై రవ్వలుపడి మంటలు వ్యాపించగా గ్రామస్తులు కొంతమంది వెళ్లి మంటలను అదుపు చేసినట్లు ఆయన వివరించారు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విద్యార్థులను ఉన్నత స్థితికి తీసుకురావడానికి ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్యీఓ -1 బి.శ్రీనివాస్ అన్నారు. గురువారం విద్యాశాఖాధికారి కార్యాలయం లో ఇటీవల పొగాకు రహిత మండలం గా పమిడిముక్కల కి ప్రథమ స్థానం వచ్చినందుకు బి.శ్రీనివాస్ ని ఎమ్యీఓ -2గా ఎస్.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇరువురు ని యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు కుక్కల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో స్టార్ జూనియర్ కాలేజి ఆవరణలో మాధక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమము గురువారం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ముస్లిమ్ ఐక్య వేదిక జిల్లా న్యాయ సలహాదారు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సరదాగా అలవాటై అవసరము గా మారిపోతుంది అని, ఆ తరువాత మరణముకు దారి తీస్తుందని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వము డ్రగ్స్ వినియోగం,రవాణా,తయారీ పై కఠిన చట్టాలను రూపొందించింది అని అన్నారు. డ్రగ్స్ సబంద కార్య కలాపాలు జరిపేవారికి దూరముగా ఉండాలని, అలాంటివారు తారస పడితే పోలీస్ వారి దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు.సమాజములో డ్రగ్స్ సంబంధ కార్యకలాపాల నిర్వహణ జరిపే వారి నుండి మనం దూరముగా ఉండుటయే కాక, సమాజము నుండి డ్రగ్స్ దూరం చేసే విధముగా కృషి చేయటం సామాజిక బాధ్యత గా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమములో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు కుక్కల వీర వెంకట సత్యనారాయణ, ఎండీ మస్తాన్ ప్రముఖ న్యాయవాది చిలకలపూడి ఎ ఎస్ ఐ కే బలరామ్, హెడ్ కానిస్టేబుల్ ,నాగ మల్లేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి షేక్ మౌలాలి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత శంకర సాంబశివరావు , మచిలీపట్నం బీసీ మహిళా అధ్యక్షురాలు నూర్జహాన్, కళాశాలల అధ్యాపకులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

బోరు నీరుతో వరినారు మడులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని రైతులు ఖరీఫ్ లో బోరు నీటితో ఈనెల 1వ తేది నుండి వరి నారుమడులు పోయటం ప్రారంభించారు. ఎండలు అధికంగా ఉన్నప్పటికీ రైతు ఎన్నో కష్టాలు పడి పోసిన వరిమడులను జాగ్రత్త చేసుకోగలిగారు. వాతావరణం అనుకూలంగా ఉంటే బోర్లు ద్వారా గాని, కాల్వల ద్వారా నీరు విడుదలయితే జులై మొదట వారంలో వరి నాట్లు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారని రైతులు కొంతమంది ఇప్పటివరకు బోరు ద్వారా వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బోర్లు ద్వారానే వరి నారు మడులను సంరక్షించుకున్నట్లు రైతులు వివరించారు.

కూచిపూడిలో...

మొవ్వమండలంలో రైతులు వరి నారిమడుగులు పోసుకోవడంలో హిమగ్నమైనారు. కొంతమంది రైతులు వెదసాగులో బిజీ బిజీగా ఉండగా మరి కొంత మంది నారుమడులు పోసుకోవడంలో బిజీగా మారారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం గురువారం నాటికి 500 నుంచి 600ఎకరాలలో ఎం టి యు 10 61, ఎం టి యు 1318 రకాల సాగుకు వీలుగా నారు మడులు పోశారు. అవి ఇప్పుడిప్పుడే రెండు నుంచి మూడు అంగుళాల వరకు ఏపుగా పెరిగాయి. ఆయిల్ ఇంజన్లు, విద్యుత్ మోటర్ల సహకారంతో నీరు సరఫరా చేసుకొంటున్నారు. మండలంలోని కూచిపూడి, బార్లపూడి, భట్లపెనుమర్రు, పెదసనగల్లు, అయ్యంకి, యద్దనపూడి, మొవ్వ, గూడపాడు, కొండవరం పెదముత్తేవి తదితర గ్రామాలలో నారుమళ్ళు రైతులు పోసుకుంటున్నారు.

వృద్ధుల నేస్తం జనసేన రామకృష్ణ

విశాలాంధ్ర-గుడివాడ : గుర్తుతెలియని వృద్ధునికి అండగా నిలిచి వృద్ధుల నేస్తంగా మరోసారి రుజువు చేసుకున్న జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె)ను పలువురు అభినందించారు. గురువారం స్థానిక తాశీల్దార్ కార్యాలయం వద్ద ప్రకాశం జిల్లా కరిచేడు గ్రామానికి చెందిన 75సం॥ల నందిగం సామ్యేలు గత 4రోజల నుండి నడవలేని స్థితిలో ఉండడంతో పలువురు జనసేన అర్‌కెకు సమాచరం అందించారు. వెంటనే స్పందించిన ఆర్‌కె మందపాడులో నిరాశ్రయులు కేంద్రంలో వృద్ధుడిని చేర్పించి అన్ని సౌకరలు కల్పించారు. వృద్ధుడు తెలిపిన వివారల ప్రకారం తన కుమార్డు గుడివాడలోనే ఉన్నడని తను అడ్రసును మర్చిపోయాడన్నారు.

తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక నారాయణరావు నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైతేపల్లి దాస్ గురువారం పలువురు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి పిల్లలను పాఠశాలలో చేర్పించారు. చల్లపల్లి విద్యుత్ శాఖ కార్యాలయం పక్కనే గుడారాలు వేసుకుని చిత్తుకాగితాలు ఏరుకునేవారు జీవిస్తుంటారు. పిల్లలను పాఠశాలలకు పంపకుండా వారితో పాటే తిప్పుకోవటం, ఇంటివద్దే ఉంచటం చేస్తుంటారు. ఆ చిన్నారులను గుర్తించిన దాస్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియచేసి పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ఒప్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పాగోలు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

జేఈఈలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-మచిలీపట్నం : జాతీయ స్థాయిలో ఇటీవల జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష లో జాతీయ స్థాయిలో 17వ ర్యాంకు సాధించిన సమ్మెట అవినాష్ సాయి, నీట్ ఎగ్జాం పరీక్షలలో 560 మార్కులు సాధించి మెడికల్ సీట్ సాధించిన తేజ సాయిరామ్ ను మచిలీపట్నం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. గురువారం పరాస్ పేట డాక్టర్ కేకేఆర్ గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థుల అభినందన సభకు లంకి శెట్టి బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకేఆర్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు గౌతమ్ స్కూలు నుండి చదవటం తమకు ఎంతో గర్వ కారణంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అవినాష్ సాయి తేజ, సాయిరామ్ ను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవినాష్ సాయి మాట్లాడుతూ తన జీవితధ్యేయం ఐఏఎస్ చదివి భారతదేశానికి సేవ చేయాలని అన్నాడు. తేజో సాయిరాం మాట్లాడుతూ వైద్యుడిగా తన చదువు పూర్తి చేసి పేదలకు వైద్యం అందించడమే దాని జీవిత ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు మహిళా పోలీసులకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులకు డీసీపీ అజిత వేజెండ్ల అవగాహన కల్పించారు. గురువారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గ్రామ, వార్డు మహిళా పోలీసుల విధివిధాల పై సమీక్ష నిర్వహించారు. ఏవిధంగా విధులు నిర్వహించాలి, స్టేషన్ పరిధిలో ఏవిధంగా సమాచారం సేకరించాలి, వారు చేయు విధివిధానాల గురించి ప్రతి మహిళా పోలీస్ కు మహిళా సంబంధిత మరియు పోక్సో చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా డిప్యూటి పోలీస్ కమీషనర్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గ్రామ/వార్డు మహిళా పోలీసు, పోలీస్ వారితో కలసి చక్కగా పని చేస్తున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, అనుమానాస్పదమైన కొత్త వ్యక్తులు, గంజాయి సేవించు విక్రయించు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి ఏవిధంగా సమాచారం సేకరించాలి, వచ్చిన సమాచారం ఎవరికి అందించాలి, స్కూల్స్, కళాశాలలకు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి తెలియజేస్తూ మహిళా సంబంధిత పోక్సో చట్టాల గురించి ఏవిధంగా అవగాహన కల్పించాలి అన్న విషయంపై తెలియజేశారు. దిశ మొబైల్ యాప్ ఆవశ్యకత దానిని డౌన్లోడ్ చేసుకునే విధానం మొదలగు విషయాలను గురించి ఇంటింటికి వెళ్ళి ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్లోడ్ చేయించడం ఆ యాప్ ను ఉపయోగించు విదానం గురించి, అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలలో అపార్ట్ మెంట్ వారితో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిశా ఏ.సి.పి. వి.వి.నాయుడు, దిశా ఇన్స్పెక్టర్ వాసవి, 170 మంది గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులు, దిశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ : కాగిత

విశాలాంధ్ర-పెడన : పెడన నియోజవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే ప్రోగ్రాం మన నియోజకవర్గంలో ప్రతి పంచాయతీ పరిధిలో ప్రజలకు వివరిస్తూ మున్సిపాలిటీ పరిధిలో వార్డులో ఉన్న ప్రజలకు తెలియపరుస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ద్వారా మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో వారికి విశదంగా వివరించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో షెడ్యూల్ వేసుకొని షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో తిరగాల్సి ఉంటుంది. ముందుగా ఈనెల 28వ తారీకు కృత్తివెన్ను మండలం నుంచి ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు సాదరబోయిన ఏడుకొండల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొల్లా వెంకన్న మరియు నియోజకవర్గ సమన్వటి మెంబర్స్ నాలుగు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెనుభారాలను ప్రతిఘటిద్దాం

విశాలాంధ్ర-మైలవరం : రకరకాల పేర్లతో విద్యుత్ చార్జీలను భారీగా పెంచి ప్రజలపై మోయలేనంత ఆర్థిక భారాన్ని మోపిన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజాపోరాటాల ద్వారా విద్యుత్ పెనుభారాలను ప్రతిఘటిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుడ్డి రమేష్ అన్నారు. చెవుటూరులో గురువారం జరిగిన జి.కొండూరు మండల స్థాయి విద్యుత్ చార్జీల వ్యతిరేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన చారిత్రాత్మక విద్యుత్ ఉద్యమం తరువాత ధరలు పెంచే ధైర్యానికి ఏ పాలకులు పూనుకోలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పూనుకోవటం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కాలరాయమేనని, ఈ పరిస్థితుల్లో ప్రజాప్రతిఘటనే సరైన మార్గం అన్నారు. ముందుగా రచ్చబండపై చర్చాగోష్టి జరిగిన అనంతరం ప్రదర్శన నిర్వహించారు. ఈ గోష్టిలో సీపీఐ మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు స్థానిక పెద్దలు మాట్లాడారు. సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు దూట దావీదు, లంకపల్లి చింతామణి, గాదె లక్ష్మణ, సంకటి జ్ఞానానందదం, జి.సుజాత, ఎల్.రమ, కె.మరియమ్మ, జి.శేషారత్నం, గాదె సామేలు, బి.బాబు, కొర్లపాటి ఇశ్రాయేలు తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అన్ని శాఖల సమన్వయంతో సహకార సంఘాలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ(డీసీడీసీ) తొలి సమావేశాన్ని కమిటీ సభ్యులతో గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు ఆయా శాఖాధికారులు కృషి చేయాలన్నారు. నేషనల్ కో-ఆపరేటివ్ డేటాబేస్‌ను పూర్తి చేసి జిల్లాలోని గ్రామ పంచాయతీ పరిధిలో కొత్త బహుళ ప్రయోజన సహకార, మత్స్య సహకార, ప్రాథమిక డైరీ సహకార సంఘాలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందన్నారు. సహకార సంఘాల కార్యకలాపాలను విస్తృతపర్చి తద్వారా ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సహకార సంఘాల పరిధి పెంచాలని, విస్తృత అవకాశాలున్న సేవా రంగాన్ని వినియోగించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సంబంధిత సహకార సంఘాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కమిటీ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. జిల్లా సహకార అధికారి చిత్రపు శైలజ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర సహకార సంఘాల చట్టం-1964 ప్రకారం 920 సహకార సంఘాలు, రాష్ట్ర పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం-1995 ప్రకారం 1985 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ కే.విద్యాసాగర్, వ్యవసాయ శాఖ జేసీ ఎస్.నాగమణమ్మ, డీపీవో జయచంద్ర, మత్స్యశాఖ డీడీ నాగరాజా, నాబార్డ్ డీడీఎం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అక్రమ కట్టడాలను తొలగించాలి

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరులో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలు, అక్రమ కట్టడాలను తొలగించాలని సీపీఐ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్‌పర్సన్ గత్తం కస్తూరి బాయిని కలిసిన సీపీఐ నాయకులు ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేటు వద్ద ఉన్నటువంటి నగర పంచాయతీ స్థలాన్ని పలగాని కిరణ్ అనే వ్యక్తి కబ్జా చేసి, అక్రమ నిర్మాణం చేపట్టారని, సదరు అక్రమణదారుడు నిత్యం రద్దీగా ఉండే ఆ స్థలంలో టీ స్టాల్ నడుపుతుండటం వలన టీ స్టాల్ కు వచ్చే కష్టమర్లు అక్కడ వాహనాలు పార్క్ చేయడం వల్ల రాకపోకలకు చాల ఇబ్బందిగా మారిందని సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ తెలిపారు. భద్రాచలం, సత్తుపల్లి వెళ్లే బస్సులు అదే రూట్ లో వెళ్ళడం, అంతే కాకుండా ఔట్ గేటు మూలమలుపులో టీ స్టాల్ ఉండటం వలన బస్ డ్రైవర్లు టర్నింగ్ లో కటింగ్ తీసుకోవడానికి కూడా నరకయాతన పడుతున్నారని ఉదయ్ ఆరోపించారు. టీ త్రాగటానికి వచ్చిన యువకులు అడ్డంగా బైక్ లు రోడ్డు మీదే వాహనాలు పార్కింగ్ చేయడం అటుగా వెళ్తున్న విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చైర్ పర్సన్ కి వివరించారు. అదే విధంగా తిరువూరు నుండి తోకపల్లి కి వెళ్ళే పంచాయతీ రహదారి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ శిలాఫలకంతో పాటు 11,000 కే వీ విద్యుత్తు స్తంభాన్ని కూడా ఆక్రమించి రేకుల షెడ్డు వేశారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా చైర్ పర్సన్ కి వివరించారు. నగర పంచాయతీ అనుమతి లేకుండా మున్సిపాలిటీ కి ఎలాంటి పన్ను చెల్లించకుండా బస్టాండ్ ఔట్ గేటు వద్ద ఆక్రమించిన ఖరీదైన ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే ఖాళీ చేయించి, వాహనదారులకు, బస్సులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపేరు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని, టౌన్ కమిటీ సభ్యులు అయినాల ముత్తయ్య, బాణాల అశోక్, పల్లపు మురళి, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్ కోచ్ పై వేటుకు రంగం సిద్ధం...?

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) విజయవాడలో పనిచేస్తున్న ఫుట్ బాల్ కోచ్ పై చర్యలపై శాప్ కసరత్తు చేస్తుంది. ఫుట్ బాల్ అసోసియేషన్ వ్యతిరేక కార్యకలాపాలకు, అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు ఒక ఎంపీ శాప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (విసి అండ్ ఎండి) కే.హర్షవర్ధన్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అదే సమయంలో ఫుట్ బాల్ అసోసియేషన్ కి వ్యతిరేకంగా జరుపుతున్న కార్యకలాపాలపై విచారణ జరిపి ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడమా లేదా అవసరమైన మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోమని ఆ లేఖలో కోరినట్లు తెలిసింది. ఈ మేరకు స్పందించిన శాప్ విసి అండ్ ఎండి విచారణకు ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను ఆదేశించినట్లు తెలిసింది. విచారణ జరిపి రిపోర్టు వారం రోజుల్లోగా అందజేయాలని సూచించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఆ నివేదిక ప్రకారం ఫుట్ బాల్ కోచ్ పై తక్షణమే చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. మరోవైపు అతనికి ఇంతకాలం రక్షణగా ఉన్న శాప్ లో పనిచేస్తున్న ఒక అధికారి కూడా చేతులెత్తేసినట్లు తెలిసింది.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సహకరించాలని తిరువూరు జడ్పిటిసి సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి కోరారు. గురువారం కోకిలంపాడు, చౌటపల్లి గ్రామాల్లో సచివాలయ సిబ్బంది వాలంటర్లతో జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన కుటుంబాల వివరాలను ఆన్ లైన్లో అప్డేట్ చేయాలని సచివాలయం సిబ్బంది కి సూచించారు. ఆయా గ్రామాల సర్పంచులు మాధవి, రాజేశ్వరి, వైఎస్ఆర్సిపి నాయకులు గుడిపూడి నారాయణరావు, గొర్ల నర్సిరెడ్డి గద్దల ఏసు రత్నం, పంచాయతీ కార్యదర్శి పణీగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

50వ షోరూంను ప్రారంభించనున్న లలితా జ్యూయలరీ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నెల్లూరు, గూడూరు, సూళ్ళురు పేటలో మూడు షోరూంలను ప్రారంభించనున్నట్లు లలితా జ్యూయలరి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం బందర్ రోడ్ లోని ఓ హెూటల్లో లలితా జ్యూయలరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15ఏళ్లలో పట్టుదలతో మొదలైన నా బంగారు బాట.. ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈ రోజు 50 వషోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చిందన్నారు.

బైక్ నుంచి పడిపోయిన బ్యాగ్.. 12 గంటల్లోనే గుర్తింపు

విశాలాంధ్ర- విజయవాడ క్రైం: బైక్ నుంచి పడిపోయిన బైగ్ ను విజయవాడ వన్ టౌన్ పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాల ద్వారా బైగ్ ను గుర్తుపట్టారు. నగరానికి చెందిన యుగంధర్ సతీష్ కుమార్ గొల్లపూడిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ధర్మకర్త గా ఉన్నారు. ఆలయానికి సంబంధించిన రూ.4లక్షలు బైగ్ లో పెట్టుకొని బైక్ పై వన్ టౌన్ లోని ఒక షాప్ కు వస్తుండంగా బైగ్ జారీ కింద పడిపోయింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. సీఐ సురేష్ రెడ్డి వెంటనే సీసీ కెమెరాల ద్వారా బైగ్ ను గుర్తించి బాధితుడికి అప్పగించారు.

నేడు 'జగనన్న సురక్ష'పై అవగాహన

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ బీవై విష్ణు ప్రసాద్ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమానికి మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

విద్యే తరగని ఆస్తి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గిరిజనుల హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి గిరిజన లబ్దిదారునికి చేరువ చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. మైలవరం మండలం పోరాటనగర్, కనిమెర్ల తండాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి గిరిజనుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తొలుత కనిమెర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి, అనంతరం పోరాటనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును పరిశీలించారు. వెదురుబీడెం గ్రామ ఎంపీ ఉన్నత పాఠశాలలో స్థానిక తండా వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ, రెవెన్యూ, విద్య, వైద్య, ఆరోగ్య, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, పోలీస్, వ్యవసాయ శాఖాధికారులతో గిరిజన సంక్షేమంపై సమీక్షించారు. వ్యవసాయ సాగుకు బోరులు వేసుకునేందుకు ఎవ్వరూ అడ్డు రాకుడదని, అటవీ, రెవెన్యూ అధికారులు సాగు, త్రాగునీటి అవసరాలను తీర్చాలన్నారు. 2005 నుండి సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలను మంజూరు చేయటంతో పాటు గృహ నిర్మాణాలకు పోజిషన్ సర్టిఫికేట్లు మంజూరు చేయాలని, న్యాయ స్థానాల వివాదం లేని భూములకు పట్టాలను మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రూ.50 లక్షల జిల్లా మినరల్ ఫండ్‌తో తండాల్లో సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన రూ.9 లక్షల నిధులతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించాలని, ఫ్లోరైడ్ సమస్య ఉన్నచోట్ల మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రభలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోరాట నగర్, కనిమెర్ల తండా వాసులకు అందుబాటులో ఉండేలా కీర్తిరాయుని గుడెంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. గిరిజనులకు ఆధార్, రేషన్, ఓటర్ కార్డులు తప్పునిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జగనన్న సురక్ష కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉపాధి హామి పథకంలో ప్రతీ గిరిజన లబ్దిదారునికి పని కల్పించాలని, ప్రతీ ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులో చదువుకున్న గిరిజనులను నియమించాలన్నారు. గిరిజన కౌలు రైతులకు ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న 50 శాతం రాయితీ విత్తనాలు అందించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రతీ శాఖలోను 6 శాతం నిధులు గిరిజన సంక్షేమానికి, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ.కోటిలో రూ.6 లక్షలు గిరిజన తండాల్లో అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉందన్నారు. రాజ్యాంగ బద్దంగా గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులను వారు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాంగదయ్య, తహశీల్దార్ శ్రీనివాస్, కనిమెర్ల, వెదురుబీడెం గ్రామ సర్పంచ్‌లు మోహన్‌నాయక్, ఎల్.సాంబశివరావు, ఎంపీపీ ఐ.ప్రసన్నలక్ష్మి, ఎంపీడీవో బీఎం.లక్ష్మికుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసిని, ఎఫ్ఆర్‌వో ఎస్.రాధాకూమారి, పంచాయతీరాజ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి భరోసా టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తుకు భరోసా టీడీపీతోనే సాధ్యపడుతుందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం అన్నారు. ఆపార్టీ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలో భవిష్యత్తుకు భరోసా కార్యక్రమాన్ని గురువారం ఆయన విస్సన్నపేటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, మెట్టప్రాంత రైతాంగానికి మేలు చేసేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పిట్టలవారిగూడెం, విస్సన్నపేట, పట్టిసీమ ఎత్తిపోతల పథకాలకు నేటి ప్రభుత్వం చరమగీతం పాడిందని ఆరోపించారు. యువత ఉపాధి అవకాశాలకు ఆస్కారం లేని చర్యలు, దళితులు, బీసీలపై దాడులు పెచ్చరిల్లాయని, ప్రశ్నిస్తే జైలుకు పంపుతామని బెదిరిస్తూ, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ఘనత నేటి ప్రభుత్వానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేదల భవిష్యత్తుకు తీసుకునే పలు పథకాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, నాయకులు నెక్కళపు శ్రీనివాసరావు, చెరుకూరి రాజేశ్వరరావు, నెక్కళపు వెంకటేశ్వరరావు, కొత్తపల్లి ఆశిష్‌లాల్, రాయల సుబ్బారావు, చెరుకూరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : రాష్ట్రంలోని చైతన్య, నారాయణ, భాష్యం, ఎన్నారై లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలకు లక్షలు వసూలు చేస్తూ జలగల్లా రక్తం పీల్చుతున్నారని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆరోపించింది. ఇబ్రహీంపట్నంలోని ఆంజనేయ టవర్స్ లో గల బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ కార్యాలయాన్ని గురువారం అఖిల భారత విద్య పరిషత్ నాయకులు ముట్టడించారు. వారు మాట్లాడుతూ, జీవో నెంబర్ 1 ని ఉల్లంఘించి అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై ఎంఈఓ, డీఈవోలు ఎక్కడా కనీస చర్యలు తీసుకోకుండా ఏసీ గదులలో పబ్బం గడుపుతున్నారని అన్నారు. హేతుబద్దికరణ పేరుతో పాఠశాల విద్యకు మెరుగులు దిద్దుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, తొమ్మిది వేల స్కూళ్ళను ఏకోపాధ్యాయ పాఠశాలగా మార్చి వేసిందని, మెర్జింగ్ పేరుతో 480 పాఠశాలను మూసివేసిందని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన రాష్ట్ర ప్రభుత్వం, మెగా డీఎస్సీలో ఖాళీగా ఉన్న 30వేల టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయలేదని, విద్యాశాఖ మంత్రి గా విఫలం అయ్యారన్న సంగతిని గుర్తించాలని అన్నారు. ఈ బటన్ నొక్కుడు ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డిఇఓ, ఎంఈఓ లకు ఆర్డినెన్స్ జారీ చేయాలని, నోటీసులు ఇచ్చి నా పరిస్థితి చక్కబడని సందర్భంలో అవసరమైతే సీఎం క్యాంప్ ఆఫీసును సైతం రాష్ట్రంలోని వేలాదిమంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

11న నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహా సభ జూలై 11వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతుందని ఆ సంఘ అధ్యక్షుడు ద్రాక్షారపు సూరిబాబు తెలిపారు. గురువారం గాంధీనగర్లఓని ప్రెస్‌క్లబ్‌లో మహాసభ పోస్టర్ సంఘం నాయకులు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేశనకుర్తి ఈశ్వరరావు, గోనుగుంట్ల యలమందరావు, నవిరి మహేష్, ద్రాక్షారపు రాము, రాయవరపు గణపతి, పాతూరి సత్యకృష్ణ, ఆకునూరు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజేషన్ చేయాలి



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మేమేం పాపం చేశాం జగనన్న అంటూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కాంట్రాక్ట్ లెక్చరర్స్ జెఎసి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కో-చైర్మన్ కల్లూరి శ్రీనివాస్, ఎస్.అబ్దుల్ జబ్బార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ నాటికి సర్వీసులో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ అందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు. కాంట్రాక్ట్ లెక్చరర్లుగా సుమారు 14 సంవత్సరాలు అనుభవం ఉన్నవారు ఉన్నారన్నారు. క్యాబినెట్ ఉపసంఘం సిఫార్సులు జూన్ 2వ తేదీ 2014 నాటికి 5 ఏళ్ళు సర్వీస్ పూర్తి చేసి ఇప్పటిదాకా కొనసాగుతున్న వారికి మాత్రమే రెగ్యులరైజేషన్ వర్తింపజేయాలని నిబంధన విధించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బి.చెంగయ్య, ఆర్.దీప, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశంలో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సామాజిక పరిస్థితుల్లో పార్టీని మండల నియోజక వర్గ స్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలని అలిండియా ఫార్వర్డ్ బ్లోక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.సుందర రామరాజు సూచించారు. పార్టీ 84 వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని పార్టీ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఐ సూర్యనారాయణ, ఎమ్ చక్రవర్తి, జే.జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులు సమస్యల పరిష్కారానికి కృషి...



విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలోని మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సైనిక బోర్డు డైరెక్టర్ బ్రిగేడియర్ విశిష్ట సేవ మెడల్ గ్రహీత వి.వెంకటరెడ్డి అన్నారు. గురువారం గాంధీనగర్ యస్. జి. ఓ హెూమ్ లో రాష్ట్ర మాజీ సైనిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాజీ సైనికుల పరిష్కారానికి రాష్ట్రం లోని అన్ని సంఘాలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ సైనికుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సబేదార్ ఉడి ముడి రాజు, జనరల్ సెక్రటరీ కుమార్, మాజీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మైనారిటీ హక్కుల నాయకుడు షబ్లీ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ షిరిన్ బేగం (ఐపిఎస్) అన్నారు. గురువారం లబ్బీపేటలోని ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మైనారిటీ కులాలు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లో భాగంగా ఉన్నాయని, సీఎం జగన్మోహన్ రెడ్డి మైనారిటీలో కొన్ని నిరుపేద కులాలను గుర్తించి (షేకులు, దూదేకుల మరియు ముస్లిం సంచార జాతుల వారు) వాళ్ళ మైనారిటీ డిపార్ట్మెంట్ నుండి విడిపోయి కొన్ని బి.సీ కార్పొరేషన్ లలో కలిశాయన్నారు. ఇతర కార్పొరేషన్ లలో ఉన్న అన్ని మైనారిటీ కులాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ధళారీ వ్యవస్థ లేకుండా ఎవరైతే మైనారిటీ లబ్ధిదారులవున్నారో డైరెక్ట్ వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. నేడు ముస్లిం పిల్లలు ఉన్నత స్థానంలో ఉన్నారంటే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 4శాతం రిజర్వేషన్ ద్వారానే ఉన్నారని తెలిపారు. షబ్లీ మీకు చాతనైతే మీ సంస్థ ద్వారా సమాజానికి మేలు చేయండి బురదజల్లే కార్యక్రమం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

నూతన విద్యావిధానంతో ఉపాధి అవకాశాలకు ఆస్కారం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: డిగ్రీ విద్యలో ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానంతో యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభించనున్నాయని వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎన్.నర్సిరెడ్డి అన్నారు. స్థానిక వికాస్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన నాలుగు సంవత్సరాల డిగ్రీ ఆనర్స్ కోర్సు విధానంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సదస్సులో ఆయనతోపాటు పలువురు అధ్యాపకులు, పలు కళాశాలల ప్రిన్సిపాళ్ల పాల్గొన్నారు.

నెంబర్ వన్ డీప్ ఫ్రీజర్ బ్రాండ్ హాయర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతీయ ఉపకరణాల పరిశ్రమలో అగ్రగామి సంస్థగా పేరు తెచ్చుకుని వినియోగదారులకు అత్యుత్తమ ఉత్పత్తులను అందిస్తోంది హాయర్ అప్లయన్సెస్ ఇండియా. హెూమ్ అప్లయన్సెస్ లో గ్లోబల్ లీడర్ గా మరియు 14 ఏళ్ల పాటు మేజర్ అప్లయెన్సెస్లో ప్రపంచ నంబర్ 1 బ్రాండ్ గా పేరు తెచ్చుకుంది. ఇప్పటికే ఎన్నో ఉపయోగకరమైన ఉత్పత్తులను అందించిన హాయర్... తన పోర్ట్ ఫోలియోను ఎప్పటికప్పుడు మరింత బలోపేతం చేసుకుంది. ఇప్పుడు రంజంగాన్ లోని ఫ్రీజర్ తయారీ యూనిట్ - పుణే ప్రతిష్ఠాత్మకమైన ఐఎస్ఐ సర్టిఫికేషన్ను పొందడం ద్వారా మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది.

ది ఆటోగ్రాఫ్స్ శీర్షికతో హిమాలయా బేబీకేర్ క్యాంపెయిన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్, విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకోవలసి ప్రాముఖ్యతకు పెద్దపీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట ఒక ఆలోచనాత్మక వీడియోను విడుదల చేసింది. ఇది తండ్రీ బిడ్డల మధ్య విడదీయలేని కచ్చితమైన అనుబంధాన్ని వర్ణిస్తుంది. తండ్రి ప్రేమ, త్యాగాలు, పోరాటాలను చూపిస్తూ, నాన్నంటే ఏమిటో చెప్పే సారాంశాన్ని అందంగా చిత్రీకరించారు. తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ హిమాలయా బేబీకేర్ సందేశంతో ఇది ముగుస్తుందని హిమాలయా వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎస్.వి.చక్రవర్తి పేర్కొన్నారు.

కలుపు నివారణకు నోవ్లెక్ట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: వరి పొలాల్లో విస్తృత శ్రేణి బ్రాడ్లీఫ్, గడ్డి కలుపు మొక్కలు, చంపడానికి కష్టమైన కలుపు జాతులను నియంత్రించడానికి గ్లోబల్ ప్యూర్-ప్లే అగ్రికల్చర్ కంపెనీ కోర్టెవా అగ్రిసైన్స్ నోవ్లెక్ట్‌ను ప్రారంభించింది. డైరెక్ట్ సీడెడ్ రైస్ (డిఎస్ఆర్)తో సహా సమర్థవంతమైన కలుపు నిర్వహణలో నోవ్లెక్ట్ రైస్ హెర్బిసైడ్ ప్రత్యేకమైన కలయిక రిన్‌స్కార్ యాక్టివ్ చాలా ప్రయోజనకరంగా ఉంది. ఇది అనుకూలమైన టాక్సికాలజీ, ఎకోటాక్సికాలజీ ప్రొఫైల్‌ను కలిగి ఉంది. ఇది నేల ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది. అధునాతన సూత్రీకరణ సులభంగా నిర్వహించడానికి కలపడానికి, అనువర్తనానికి అనుమతిస్తుంది. వేరియబుల్ వాతావరణ పరిస్థితులు, నీటి నిర్వహణ వాతావరణాలలో సమర్థవంతంగా పనిచేసే ఒక విలక్షణమైన ఉత్పత్తిగా ఇది పనిచేస్తుంది. ఈ ఉత్పత్తి ఏఎల్ఎస్ (ఎసిటోలాక్టేట్ సింథేస్), ఏసీకేస్ (ఎసిటైల్- కోఎంజైమ్ ఎ కార్బాక్సిలేస్), హెచ్‌పీపీడీ (హైడ్రాక్సీ ఫెనిల్పైరువేట్ డైఆక్సిజెనేస్) ఇన్హిబిటర్ కలుపు మందులను సమర్థవంతంగా నియంత్రిస్తుంది.

అన్నదానం, గోశాలకు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ ఆలయంలోని అన్నదానానికి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలోని విడిఓ కాలనీ వాస్తవ్యులు చేనేపల్లి.వంశీధర్‌రెడ్డి, శాశ్వత అన్నదాన పథకమునకు రూ.5116, ఖమ్మం పట్టణం వీడిఓ కాలనీకి చెందిన అన్నపురెడ్డి శ్రీ రామ్‌రెడ్డి, శాశ్వత అన్నదాన పథకానికి రూ.5,116, గోసంరక్షణకు రూ.5,116 విరాళంగా ఆలయ ఇన్‌స్పెక్టర్ జంగం ప్రసాద్‌కు గురువారం అందజేశారు. వీరికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మేటర్ ఎరాకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు మొట్టమొదటి ఎలక్ట్రిక్ గేర్డ్ మోటర్‌బైక్ మేటర్ ఎరా, మార్కెట్లోకి విడుదల అయిన ఒక నెలలోపే దేశవ్యాప్తంగా 40 వేల మంది ఉత్సాహభరితమైన రైడర్‌ల హృదయాలను కైవసం చేసుకుంది. భారతదేశాన్ని తుఫానులా చుట్టుముట్టిన ఎరా, ఎలక్ట్రిక్ మోటర్‌బైక్‌ల యుగం ఎట్టకేలకు వచ్చిందని రుజువు చేసింది. ప్రీ-బుకింగ్‌లు కంపెనీ వెబ్‌సైట్‌లో, ఫ్లిప్‌కార్ట్, వోటీవో క్యాపిటల్‌తో సహా భాగస్వామి పర్యావరణ వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉన్నాయి. ప్రతి ప్రీ-బుకింగ్‌తో త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా అసలైన పర్యావరణ అనుకూల మోటర్‌బైకింగ్‌ను వేగవంతం చేయాలనే అచంచలమైన నిబద్ధతను మేటర్ చూపుతుందని సంస్థ వ్యవస్థాపకులు, గ్రూప్ సీఈఓ మోహల్ లాల్‌భాయ్ పేర్కొన్నారు.

పరవశింప చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సకలవృత్తి కళారంగం, ఆల్ ఇండియా కళారంగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవం సందర్భంగా హనుమంతరాయ గ్రంథాలయం హాలులో పరవశించి పాడనా పేరిట జరిగిన చిత్ర గీతాలాపన శ్రోతలను పరవశింపచేస్తూ హర్షధ్వానాలందుకుంది. కార్యక్రమ పర్యవేక్షణ తెలుగు కళావాహిని అధ్యక్షులు చింతకాయల చిట్టిబాబు చేశారు.

ప్రకటన

నా క్లయింటు కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామ కాపురస్తులు మూల్పూరు వెంకట శివ రామయ్య గారి కుమారుడు మూల్పూరు రామ్ మోహన్ గారు నాకు ఇచ్చిన సంతాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు తండ్రి గారైన మూల్పూరు వెంకట శివ రామయ్య గారి జీవితకాలంలో తుమ్మలగూడెం గ్రామ కాపురస్తురాలైన కొడాలి రామశేషయ్య గారి కుమారుడు కొడాలి బుల్లికోటయ్య గారి ద్వారా క్రయం పొంది గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో ది.21-12-1954వ తారీఖున దస్తావేజు నెం.2741/1954 గా రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ఆత్కూరు గ్రామం ఆర్.యస్.నెం.428/2 రు [illegible] య.0.26 సెంట్ల స్థలం [illegible] ఒరిజినల్ దస్తావేజు ది.05.06.2023వ తారీఖున నేను [illegible] సెంటర్లో జిరాక్స్ [illegible] సదరు దస్తావేజు జారిపోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్ కు అందజేసినచో తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు సి.హెచ్. అంజయ్య, న్యాయవాది, డోర్ నెం.9/98/1, గన్నవరం గ్రామం & మండలం, కృష్ణా జిల్లా. సెల్: 8985670762

ప్రదేశం: గన్నవరం, తేది: 22-06-2023

పేరు మార్పు

నేను, **వేదాల విజయలక్ష్మి**, (పాతపేరు) **(Vedala Vijayalaxmi)** W/o. వేదాల అంతర్వేది, నివాసం 23-16-3, GF-3, అభిషేక్ అపార్ట్‌మెంట్స్, రామమందిరం స్ట్రీట్, సత్యన్నారాయణపురం, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా (క్రొత్తది), ఆంధ్రప్రదేశ్. నేను నా పేరును **వేదాల విజయలక్ష్మి** (క్రొత్తపేరు) **(VEDALA VIJAYALAKSHMI)** గా మార్చుకున్నాను. ఇకనుండి నేను **వేదాల విజయలక్ష్మి** గా **(VEDALA VIJAYALAKSHMI)** వ్యవహరించబడుతాను.

ప్రకటన

(లింకు డాక్యుమెంట్ పోయినవి)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, వించిపేట, ఇస్మాయిల్ వీధి, డోర్ నెం. 8-17-6 కాపురస్తులు అబ్దుల్ ఖాదర్ గారి కుమారుడు రబ్బానీ ఖాదర్, ఎలియాస్ కౌసర్ రబ్బాని (ఆధార్ నెం. 8459 2945 7326) అయిన నా క్లయింట్ 02-11-1996వ తేదీన విజయవాడ కాపురస్తులు మీర్జా మహమ్మద్ నియామతుల్లా బేగ్ గారి కుమారుడు మీర్జా మహమ్మద్ షౌకతుల్లా బేగ్ గారి వలన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో 1వ పుస్తకం, వాల్యూం నెం. 576, 481అ 484 పుటలలో డాక్యుమెంటు నెం. 1996/1996రుగా రిజిస్టరు కాబడిన స్థిరాస్తి విజయవాడ, విద్యాధరపురం, రెవిన్యూ వార్డు నెం. 1, బ్లాకు నెం.1, ఎన్.టి.యస్. నెం. 2, ప్లాటు నెం. 15ర్ధు, డోర్ నెం. 1-4/8-22, అసిస్మెంటు నెం. 1073003189ర్ధు దాఖలా చ.గ 64 0లు ఖాళీ నివేశన స్థలమును స్వాధీన పర్చుకొని, ఆ దరిమిలా అట్టి స్థిరాస్తిలో గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌గాగల ఆర్.సి.సి. బిల్డింగ్ నిర్మించి అనుభవిస్తూ యున్నారు. అయితే ఈ ఆస్తికి సంబంధించి జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయం, విజయవాడ నందు రిజిస్టరు కాబడిన ఒరిజినల్ లింకు దస్తావేజు డాక్యుమెంటు నెం. 6328/1993రుకు సంబంధించిన కాగితములు పోయినవి. ఒకవేళ ఎవరికైనా దొరికిన యెడల వాటిని ఈ క్రింద తెల్పబడిన చిరునామా ద్వారా లేక స్వయంగా గాని అప్పగించగలరు మరియు అలాగాక వాటిని దుర్వినియోగం చేసిన యెడల నా క్లయింటుకు ఎలాంటి సంబంధం లేదని మరియు ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై అక్షేపణలు వున్నయెడల, ఈ తేది లగాయితు 10 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు మరియు ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

ఇట్లు
జి. శివప్రసాద రాజు అడ్వకేట్
23-5-6, మండపువారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520 011 ✆ 9948084840

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

CIN: L65190MH2004GOI148838

జోనల్ ఆఫీస్- రిటైల్ రికవరీ, చాపెల్ రోడ్ డి.నెం.5-9-89/1 & 2. పి.బి.నెం.370. హైదరాబాద్, పిన్-500001, తెలంగాణ

ముందస్తు అమ్మకం - ప్రకటన

చిరునామా 1 : మెస్సర్స్ ఎఎస్ ట్రేడర్స్ (సంస్థ లేదా ఋణగ్రహీత), 19-17-34ఎ, రాజరాజేశ్వరిపేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్ కోడ్-520001.

చిరునామా 2 : శ్రీమతి కడప గుజ్జుల సుహాసిని (ప్రొప్రైటర్స్, తనఖాదారు మరియు హామీదారు) భర్త : కడప గుజ్జుల కిశోర్ కుమార్, డి.నెం.20-8/2-19ఎ, ఆదిత్య నగర్, 5వ లైన్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్ కోడ్-520003.

1) పైన తెలిపిన రుణగ్రహీత మరియు తనఖాదారులు మరియు/లేదా హామీదారులు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **ఐడిబిఐ బ్యాంకు**కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తికి సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")తో చదవబడు విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("ఐడిబిఐ బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి (ఏఓ) చర్యలు తీసుకున్నారు.

తనఖా ఉంచిన ఆస్తులు

(తేది.31-01-2020 నాటి డాక్యుమెంట్ నెం.472/2020 గా గల టైటిల్ డీడ్స్ శ్రీమతి కడప గుజ్జుల సుహాసిని గారిచే మెమొరాండంగా రిజిష్టర్లు కాబడిన తనఖా చేసిన వారి సొంత ఆస్తులు)

ప్లాట్లు వివరములు

షెడ్యూలు - ఏ : (రిజిష్టర్లు అమ్మకం దస్తావేజు నెం.4290/2019 ప్రకారం గల ఆస్తి): నున్న సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం లోగల ఫైల్ ప్రకారం కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం. 362/4ఎ లోని 50.0 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.3 ఇంటి స్థలము యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : 33.0 అడుగులు వెడల్పు రోడ్డు-12.5 అ.లు, **దక్షిణం** : 30.0 అ.లు వెడల్పు రోడ్డు-36.0 అ.లు, **పడమర** : ఈ నెంబరులోని హక్కుదారు కొనుగోలుచేసిన ప్లాటు నెం.8-12.5 అ.లు, **ఉత్తరం** : ఈ నెంబరులోని హక్కుదారు కొనుగోలుచేసిన ప్లాటు నెం.4-36.0 అ.లు.

షెడ్యూలు - బి : (రిజిష్టర్లు అమ్మకం దస్తావేజు నెం.4289/2019 ప్రకారం గల ఆస్తి): నున్న సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం లోగల ఫైల్ ప్రకారం కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం.362/4ఎ లోని 82.0 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.4 ఇంటి స్థలము యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : 33.0 అడుగులు వెడల్పు రోడ్డు-20.5 అ.లు, **దక్షిణం** : దస్తావేజు నెందలి హక్కుదారుని కి చెందిన ప్లాటు నెం.3-36.0 అ.లు, **పడమర** : ఇతరుల ఆస్తి- 20.5 అ.లు, **ఉత్తరం** : ప్లాటు నెం.5- 36.0 అ.లు.

షెడ్యూలు - సి : (రిజిష్టర్లు అమ్మకం దస్తావేజు నెం.4291/2019 ప్రకారం గల ఆస్తి): విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయం లోగల ఫైల్ ప్రకారం కృష్ణా జిల్లా, పాతపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం.362/3 లోని 80.0 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.8 ఇంటి స్థలము యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : హక్కుదారునికి చెందిన ప్లాటు నెం.3, -20.0 అ.లు, **దక్షిణం** : 33.0 అ.లు వెడల్పు రోడ్డు-36.0 అ.లు, **పడమర** : 33.0 అ.లు వెడల్పు రోడ్డు-20.0 అ.లు, **ఉత్తరం** : ఇతరుల ఆస్తి-36.0 అ.లు.

షెడ్యూలు -డి : (రిజిష్టర్లు అమ్మకం దస్తావేజు నెం.173/2017 ప్రకారం గల ఆస్తి): కంచికచర్ల సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయం లోగల ఫైల్ ప్రకారం కృష్ణా జిల్లా, ఐతివరపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం.134/3, ఎల్.పి.నెం.25/2016/విజెఏ లోని 183.0 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.6 ఇంటి స్థలము యావదాస్థినకు **హద్దులు : తూర్పు** : 40.0 అ.లు వెడల్పు రోడ్డు-33.0 అ.లు, **దక్షిణం** : 40.0 అ.లు వెడల్పు రోడ్డు-50.0 అ.లు, **పడమర** : ప్లాటు నెం.7- 33.0అ.లు, **ఉత్తరం** : ప్లాటు నెం.5-55.0 అ.లు.

అందలి నిర్మించిన / ఏర్పరిచిన నిర్మాణాలు మరియు భవనము అన్నిటితో సహా మరియు / లేదా నిర్మించబోవు / ఏర్పరచబోవు వాటితో సహా. ప్రస్తుతం మరియు భవిష్యత్తు, రెండు సమయాలలో ఏర్పరచునవి మరియు ఏక నిర్మాణం వంటి వాటి అన్నిటితో సహా కలిపి.

2) దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తిని విక్రయించాలని ప్రతిపాదించినారు మరియు ఆ ప్రకారం రూల్స్ లోని రూల్స్ 8(6) నిబంధన ప్రకారం **తేది: 28.04.2023** గల అమ్మకము ప్రకటన రిజిస్టర్ పోస్టు ద్వారా రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు పంపబడింది. అయితే సదరు నోటీసు గ్రహీతలందరికీ అందజేయబడలేదు. అందువలన రూల్స్ లోని 8(5)ని అనుసరిస్తూ ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

3) రూల్స్ లోని రూల్ 8(5)లో పేర్కొన్న ఏవేని విధానాలను అనుసరించడం ద్వారా ఈ నోటీసు తేది నుండి 30 రోజుల తరువాత పైన తెలిపిన స్థిరాస్తి అమ్మబడుతుందని గమనించగలరు.

4) అయితే రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు **ఐడిబిఐ బ్యాంక్** నుంచి రుణగ్రహీతచే వినియోగించుకోబడిన రుణముల నిమిత్తం చెల్లించవలసిన బకాయి మొత్తాలు **తేది.15.04.2023 నాటికి రూ.44,03,475.00 పై. (అక్షరాల నలభై నాలుగు లక్షల మూడు వేల నాలుగు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)** ఏవేని వ్యయములు ఉంటే వాటితో సహా మరియు చెల్లింపు/వసూలు తేదీ వరకు చక్రవడ్డీతో ఒప్పంద రేట్ల వంతున **తేది: 16.04.2023** నుంచి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ చెల్లించి పైన తెలిపిన కాలవ్యవధిలోగా పైన తెలిపిన స్థిరాస్తిని తిరిగి స్వాధీనము చేసుకోవలసిందిగా కోరడమైనది.

5) ఒక వేళ రుణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు ఈ నోటీసు తేదీ నుంచి 30 రోజులలోగా చెల్లించవలసిన బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైతే, దిగువ సంతకముదారు పైన తెలిపిన స్థిరాస్తి అమ్మకముతో ముందుకుసాగి స్వేచ్ఛ కలిగి ఉంటారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 22.06.2023 — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్